విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం నిర్ణయము కొరకు ది.28-08-2020న

**శుక్రవారం ఉదయం గం.**11-00 **లకు** ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన **అంశము**

1/66- విజయవాడ నగరపాలక సంస్థ, జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకము క్రింద జక్కంపూడి నందు రూ.15 కోట్ల అంచనాతో 20 MLD సామర్ధ్యము గల సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మించడమైనది. ఈ ప్లాంట్ నిర్మాణము మెస్సర్స్ రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ వారు చేపట్టి, 2014 డిసెంబర్ కు ప్లాంట్ నిర్మాణము పూర్తి చేయడమైనది. అగ్రిమెంట్ ప్రకారము సదరు ఏజెన్సీ వారు 5 సంవత్సరముల పాటు ప్లాంట్ నిర్వాహణ (Operation & Maintenance) కూడా చేయవలసియున్నది. ఈ క్రమములో సదరు ఏజెన్సీ వారు ప్లాంట్ నిర్వహణ చేయుట జరుగుచున్నది. ఈ ప్లాంట్ నిర్వాహణకు సంబంధించి మెస్సర్స్ రాంకీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి కాలపరిమితి తేది.31-08-2020తో ముగుస్తున్న దృష్ట్యా, సదరు ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు నగరపాలక సంస్థ చేపట్టవలసియున్నది.

ఈ పరిస్థితులలో 12 నెలల పాటు పై తెలిపిన 20 MLD సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణను 'e' procurement టెండర్ ప్రక్రియ ద్వారా అనుభవము గల ఏజెన్సీతో నిర్వహించుటకు ప్రతిపాదనలు చేయడమైనది. ఈ 12 నెలల నిర్వహణకు అవసరమగు సిబ్బంది జీత భత్యములు, కెమికల్స్ మరియు ఇతర సామాగ్రితో కలుపుకొని రూ.44,60,000/- లుగా అంచనాలు తయారు చేయడమైనది.

కావున, జక్కంపూడి నందలి 20 MLD సామర్ధ్యము గల సివేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు తేది.01-09-2020 నుండి 12 నెలల పాటు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణముగా నిర్వహణకు అవసరమగు ఖర్చు రూ.44,60,000/- లకు తయారుచేసిన అంచనాల ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.
(Rc.E9-113854/2020)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు,
,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా, వారికి.

**తేది.**28-08-2020

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.28-08-2020 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానము పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

ది.28-08-2020 శుక్రవారం ఉదయం గం.11-00 లకు జరిగిన
స్థాయీ సంఘం వారి సమావేశపు తీర్మానము

| | |
|---|---|
| 1/66 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
విజయవాడ నగరపాలక సంస్థ,
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.